# కేరళలో సహకార సంఘాల పనితీరు అద్భుతం

## ◆ డిసిసిబి ఆధ్వర్యంలో పాలకవర్గం విజ్ఞాన యాత్ర


కేరళ విజ్ఞాన యాత్రలో మహబూబ్‌నగర్ డిసిసిబి పాలకవర్గం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 22 ప్రభాతవార్త:** డిసిసిబి ఏర్పాటు చేసిన విజ్ఞాన యాత్రలో భాగంగా డీసీసీబీ పాలకవర్గం, ఉమ్మడి జిల్లాలోని సింగిల్ విండో చైర్మన్లు సంయుక్తంగా కేరళ రాష్ట్రంలోని పలు సహకార సంఘాల పనితీరును పరిశీలించారు. బుధవారం నడుం కందం సహకార సంఘం పని తీరుపై డిసిసిబి ఏర్పాటు చేసిన విజ్ఞాన యాత్రలో భాగంగా డీసీసీబీ పాలకవర్గం ఉమ్మడి జిల్లాలోని సింగిల్ విండో చైర్మన్లు సంయుక్తంగా కేరళ రాష్ట్రంలోని పలు సహకార సంఘాల పనితీరును పరిశీలిం చారు. నద్ను కందం సహకార సంఘం అధ్యక్షులు సింధు ప్రకాష్, డైరెక్టర్ జాన్సన్ విద్దు బ్యాంకు సిబ్బంది తమ బ్యాంకు పురోగతిని బృందానికి వివరించారు. తమ సొసైటీకి 30000 మంది సభ్యులు ఉన్నారని, 11 బ్రాంచ్‌లతో కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వివరించారు. ఇక్కడ ప్రధానంగా అల్లం, మిరియాలు, కొబ్బరి, రబ్బరు తదితర ఉపాధి అవకాశాలకు రైతుల పొలాన్ని మార్ట్ గేజ్ చేసుకుని మార్కెట్ విలువలో 40 శాతాన్ని రైతులకు ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా లేదా క్యాష్ క్రెడిట్ ద్వారా రైతులకు రుణాలు అందజేస్తున్నట్లు, 50,000 వరకు పంట రుణాలను రైతులకు సొంత పూచికత్తుపై అందిస్తామని ఆపైన అవసరమైతే మార్ట్ గేజ్ చేస్తూ రుణం పొందవచ్చని వారు బృందానికి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిరి మూడంచల సహకార వ్యవస్థ కాకుండా కేరళ రాష్ట్రంలోటూ టైర్ సిస్టం అమలులో ఉందని వారు తెలిపారు. సహకార సంఘాలు, బ్యాంక్ ఆఫ్ కేరళ ఇలా రెండంచల పద్ధతి కొనసాగుతుందన్నారు. గతంలో 40 జిల్లా స్థాయి బ్యాంకులు ఉండగా వాటిలో చాలా వాటిని ప్రభుత్వం విలీనం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య, డైరెక్టర్లు రంగారెడ్డి, భూపాల్ రావు, వెంకటేష్ గుప్తా, వంశీచంద్ రెడ్డి, లక్ష్మినారాయణ,నాయక్, నర్సింహులు, బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ దయాకర్ రెడ్డి, మేనేజర్ సత్య ప్రకాష్ రెడ్డి, ఉమ్మడి పాలమూరు జిల్లా పిఏసిఎస్ చైర్మన్ల ఫోరం అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాలెం సుదర్శన్ గౌడ్, ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 60 మంది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి

### గిరిజన విద్యార్థి సంఘం నిరాహార దీక్షకు మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మద్దతు



దీక్షలో మాట్లాడుతున్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 22 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపం వద్ద గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరాహార దీక్షకు మాజీ మంత్రివర్యులు వి. శ్రీనివాస్‌గౌడ్ హాజరై సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గంలో లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి. సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజు జయంతి రోజును సెలవు దినంగా పరిగణించాలి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులపెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేసి బాల బాలికల కళాశాల వసతి గృహలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి, తాండాలను ప్రత్యేక రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి ఒక్కొక్క గ్రామపంచాయతీ అభివృద్ధికి ఐదు కోట్లు కేటాయించాలనే న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, ప్రతాప్ నాయక్, సంజీవ్ నాయక్, లక్ష్మణ్‌నాయక్, కిషన్, పవర్, రెహమాన్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్

**నవాబుపేట, జనవరి 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాకరజాల తాండా మాజీ సర్పంచ్ పద్మ శ్రీనివాస్ నాయక్ వారి సన్నిహితులు మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజాపాలనలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని,పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలు చాలా నష్టపోయారని గుర్తు చేశారు. ప్రభుత్వంఅందిస్తున్న పథకాలు పేదలకు పారదర్శకంగా పార్టీలకతీతంగా అమలు పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వము అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నీరటి రాంచంద్రయ్య,మార్కెట్ చైర్మన్ హర లింగం, జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసుయాదవ్, యువజన అధ్యక్షులు నీలకంఠం, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ జ్యోతి అంబదాస్, స్థానిక మండల సీనియర్ నాయకులు రఘువీర్ శర్మ,దేపల్లి వెంకటేష్ నాయకులు తో పాటు నరేష్, వెంకటేష్,గ్రామస్థులు, సంతోస్, శంకర్‌నాయక్ ,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన దుష్యంత్‌రెడ్డి

**నవాబుపేట, జనవరి 22 ప్రభాతవార్త:** ప్రజలకు ప్రభుత్వానికివారధి, పత్రికలని ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో , అధికారుల లోపాలను ప్రజలకు చేరవేయడంలో వార్తపత్రికల పాత్ర కీలకమని మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనుంపల్లి దుష్యంత్ రెడ్డి అన్నారు. నవాబుపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నిన్న బుధవారం ముఖ్యఅతిథిగా దుష్యంత్ రెడ్డి హాజరయ్యి ,మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికలపాత్ర కీలమైందని వారికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు.పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల కాంగ్రెస్‌అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,వాసుయాదవ్, యువజనఅధ్యక్షులు నీలకంఠం,కోట్లరాజేష్,ఆనంద్,మార్కెట్ డైరెక్టర్ శివ కుమార్, శిర్పసత్యం, బంక వెంకటయ్య, బంక అంజన్,యాదవ్, శ్రీనివాసులు, బోవల్ల రాజశేఖర్, సంతోష్, అంబదాస్,హాజిలాపూర్ శేఖర్,వెంకటేష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆత్మహత్య

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పట్టణంలోని రామ్‌నగర్ కాలనీలోనీ మార్కెట్ యార్డు మంగళవారం పి.బాలరాణి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఏఎస్ఐ చంద్రయ్య తెలిపిన మేరకు ఇలాఉన్నాయి. హైదరబాద్‌లోని ఉప్పల్ ప్రాంతానికి చెందిన పి.బాలరాణి 2 నెలల క్రితం నాగర్‌కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది. మంగళవారం ఆరోగ్యం బాగాలేదని పాఠశాల నుంచి వెళ్లి అద్దెకుంటున్న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెతో పాటు అదే ఇంట్లో అద్దెకు ఉంటున్న మరో ఉపాధ్యాయురాలు వచ్చి చూడగా తలుపు తెరవకపోవడంతో స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తలుపులు బద్దలు కొట్టి ఆమెను ఆసుపత్రికి తరలించగా బాలరాణి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బుధవారం తండ్రి పి.నర్సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకుఅప్పగించారు. ఇదిలా ఉండగా గత ఆరు నెలల క్రితం ఆమెకు వివాహం జరిగిన కొద్ది రోజులకే భర్త నుంచి వేరుగా ఉంటున్నట్లు తెలిసింది. అప్పటినుంచి ఆమె మానసిక పరిస్థితి బాగా లేదని మృతురాలి కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఆవరణలో రోదిస్తూ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం బాలరాణి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు ఆమె స్వగ్రామానికి తీసుకువెళ్లారు.

## డీసీఎం ద్విచక్రవాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**నారాయణపేట టౌన్, జనవరి22 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన నారాయణపేట పట్టణ సమీపం దామరగిద్ద వెళ్లే ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. అందుకు సంబంధించి నారాయణపేట పట్టణం సుభాష్ రోడ్డు ప్రజల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట పట్టణం సుభాష్ రోడ్డు కాలనీ చెందిన గజ్జలి రాకేష్ (25) సెంట్రింగ్ పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు. బుధవారం సెంట్రింగ్ పని చేస్తున్నందుకు మాటాడడానికని దామరగిద్దకు ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. పని మాట్లాడుకొని తిరుగు ప్రయాణంలో నారాయణపేటకు వస్తుండగా నారాయణపేట సమీపంలో దామరగిద్ద వైపుకు వస్తున్నా ఓ డిసిఎం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయాన్ని గమనించిన చుట్టుపక్కల ఉన్న కొందరు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు మృతి చెందిన రాకేష్ శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతునికి తల్లి, తండ్రి ఉన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించాలని సుభాష్ రోడ్డు కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## వికలాంగులకు స్వయం ఉపాధి రుణాల దరఖాస్తులు

**వనపర్తి టౌన్ జనవరి 22 ప్రభాతవార్త :** వికలాంగులు స్వయం ఉపాధి నెలకొల్పుకొనుటకై సబ్సిడీ రుణములు పొందుటకు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి తెలిపారు. 2024-25 సంవత్సరం స్వయం ఉపాధి క్రింద రుణాలు (20) 50,000/- (నాన్ బ్యాంకు లింకుడు) వేల చొప్పున మొత్తం (20) వికలాంగులకు వ్యక్తిగత రుణాలు మంజూరి కోసం ఆన్లైన్ పోర్టల్ ద్వారా చేసుకోవాలని బుధవారం జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకొనుటకు జనవరి 23 నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయం

◆ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ◆ అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదు : మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి


మాట్లాడుతున్న వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**మక్తల్, జనవరి22 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని,అన్ని ఆసుపత్రుల్లోనూ అధునాతన సదుపాయాలతో వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువకు తీసుకువస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత డయాలసిస్ సెంటర్‌ను బుధవారం స్థానిక ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మక్తల్ నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. స్థానికుడైన డా.వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. 150 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో కిడ్నీ రోగులు అధిక సంఖ్యలో ఉన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని మక్తల్, ఆత్మకూరు పట్టణాల్లో డయాలసిస్ సెంటర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. మున్ముందు మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామనిఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..నియోజకవర్గం అభివృద్ధికి ఎవరు సలహాలు, సూచనలు అందించినా స్వీకరిస్తామన్నారు. అలాకాకుండా అర్థంలేని ఆరోపణలు చేస్తూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే ఏమాత్రం సహించేది లేదన్నారు. నియోజకవర్గంలో నూతనంగా ఐదు మండల కేంద్రాల్లో 108 అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే రెండుడయాలసిస్ సెంటర్లను ప్రారంభించు కున్నామని, త్వరలోనే 150 పడకల ఆసుపత్రికి శ్రీకారం చుడతామన్నారు. కార్యక్రమంలో బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ జి.బాలకృష్ణరెడ్డి, డీఎంహెచ్ఓ సౌభాగ్యలక్ష్మి, మాజీ జడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, నాయకులు కోళ్ల వెంకటేష్,కావలి శ్రీహరి, గణేష్ కుమార్, రవికుమార్, ఆనంద్ గౌడ్, కావలి తాయప్ప, శాలం, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత జనవరి22 ప్రభాతవార్త:** ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అమరచింత హెల్త్ సబ్ సెంటర్‌ను అప్గ్రేడ్ చేసి అన్ని వసతులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. బుధవారం మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా పర్యటన సందర్భంగా సాయంత్రం వనపర్తి జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని అమరచింత మండలంలో పర్యటించి దేశాయి మురళీధర్‌రెడ్డి స్మారకార్థం వారి కుమారుడు ప్రకాష్ రెడ్డి నిర్మించిన భవనంలో నడుస్తున్న హెల్త్ సబ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, స్థానిక శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.ఆసుపత్రి గదులను పరిశీలించిన మంత్రి భవనాన్ని నిర్మించి ఇచ్చిన ప్రకాష్ రెడ్డిని కొనియాడారు. తన పుట్టిన నేల కోసం ఏదో ఒకటి చేయాలి, పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలి అనే సంకల్పంతో చక్కని భవనాన్ని నిర్మించి ప్రభుత్వ వైద్యశాలకు ఇచ్చినందుకు ప్రకాశ్ రెడ్డిని మంత్రి కొనియాడారు. స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కోరిక మేరకు, మండల ప్రజలు ఎన్నో రోజులుగా మండలంలో మెరుగైన వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండాలి అనే కోరికను ఈ సందర్భంగా మంత్రి తీర్చారు. ఇక్కడి సబ్ సెంటరును వేరే ప్రాంతానికి బదిలీ చేసి ఇదే భవనంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నడిపేందుకు ఉత్తర్వులు జారి చేస్తానని హామి ఇచ్చారు. అనంతరం టి.బి. రోగులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


ఆత్మకూరులో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

**ఆత్మకూరు జనవరి 22 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో నీ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బుధవారం రాత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ మఖ్తల్ నియోజకవర్గం సభ్యులు వాకిటి శ్రీహరి తదితరులు డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆత్మకూరు పరిసర ప్రాంతాలలో డయాలసిస్ రోగులు పెద్ద మొత్తంలో ఇతర సుదూర ప్రాంతాలకు వెళ్లి ఆరోగ్యం నిమిత్తం డయాలసిస్ కేంద్రాలకు వెళుతున్న నేపథ్యంలో మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విజ్ఞప్తి మేరకు ఆత్మకూరులో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యులు జిమధుసూదన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ తహశీల్దార్ జాన్ పాషా తదితరులతో పాటుగా పలువురు వైద్య సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అర్హులైన వారందరూ గ్రామసభ ద్వారా దరఖాస్తు సమర్పించాలి

● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త:** అర్హులైన వారందరూ గ్రామసభ ద్వారా దరఖాస్తు సమర్పించాలని, సంక్షేమ పథకాలకు సంబంధించి నిర్దేశిత ప్రణాళికకు అనుగుణంగా గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలోని 13వ వార్డులో వార్డు సభకు, నాగర్ కర్నూల్ మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో గ్రామసభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామాలు, వార్డులలో ప్రణాళికా బద్ధంగా సభలు నిర్వహించాలని సూచించారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకొని వారి నుండి గ్రామ సభలలో అర్జీలు స్వీకరించాలని, వాటిని తప్పనిసరిగా పరిశీలించి అర్హులైన వారికిలబ్ధి చేకూర్చడం జరుగుతుందని స్పష్టంగా తెలియజేయాలన్నారు. లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, ఎవరికైనా అభ్యంతరాలుంటే వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని వివరించాలని, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ సభలలో ఆయా పథకాలకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించే సమయంలో కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల పేర్లు, ఆధార్ నెంబర్లు, మొబైల్ నెంబర్, చిరునామా వివరాలు తప్పనిసరి ఉండేలా చూసుకోవాలన్నారు. దీనివల్ల డేటా ఎంట్రీ సమయంలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని కలెక్టర్ సూచించారు. గ్రామసభలు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా తగిన నీడ, తాగునీటి వసతి వంటి మౌళిక సదుపాయాలు తప్పనిసరి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు సంబంధించి అర్హత కలిగిన చిట్టచివరి కుటుంబానికి సైతం లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు, అపోహలకు తావులేదన్నారు. జిల్లాలో ఎంతమంది అర్హులు ఉంటే, అంత మందికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గ్రామసభ ద్వారా చదివి వినిపించిన జాబితా ప్రాథమికమైనదనీ, అర్హులై వుండి జాబితాలో పేరు రానివారు గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నరేందర్ రెడ్డి ,నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఎంపీడీవో కోటేశ్వర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం మరియు చదువును మరింత మెరుగుపరచడంలో ఉపాధ్యాయులు చురుకుగా పనిచేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కలెక్టర్ సూచించారు. బుధవారం నాగర్‌కర్నూల్ మండలంలోని గుడిపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేస్తున్న వసతులు, మధ్యాహ్న భోజన పథకంలో భోజన నాణ్యత వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ఉండాలని తెలిపారు. పాఠశాలలు విద్యార్థుల భౌతిక అవసరాలకు అనుగుణంగా వసతులను కల్పించాల్సి ఉంటుంది. ప్రతి తరగతి గది పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవడంతో పాటు, విద్యార్థుల కూర్చోవడానికి, చదువుకోవడానికి తగిన అనువైన వాతావరణం ఉండాలని స్పష్టం చేశారు. భోజనానికి ఉపయోగించే కూరగాయలు, బియ్యం, ఇతర పదార్థాల నాణ్యతను కచ్చితంగా పరిశీలించాలని, వంటగది పరిశుభ్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంట చేసే ప్రాంతాలు పరిశుభ్రంగాఉండాలని, భోజనం తయారీ సమయంలో సురక్షితమైన ఆచరణావిధానాలను పాటించాలని అన్నారు. రోజు వారీ మెనూ పకడ్బందీగా అమలుచేయాలని కలెక్టర్ సూచించారు. మెనూ ప్రకారం ఆహారంఅందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించబడే ఆహారం వివిధ పోషక పదార్థాలతో కూడినదిగా ఉండాలని ఉపాధ్యాయులు, అధికారులు, మరియు మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు ఈ ఆదేశాలను పాటించి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పదో తరగతి సిలబస్ ఏ స్థాయిలో జరుగుతు న్నదని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోండి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్




**గద్వాల జనవరి 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ,వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. బుధవారం గద్వాల్ మున్సిపాలిటీలోని వార్డు 27లో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు చేయనుందని తెలిపారు. నిన్నటి నుండి జిల్లా వ్యాప్తంగా 84 గ్రామ సభలు నిర్వహించబడ్డాయని, ప్రస్తుతం వార్డు సభలు కూడా కొనసాగుతున్నాయని 27, 36, 24 వార్డులను కలిపి ఒకటిగావార్డు సభ నిర్వహించబడిందని తెలిపారు. ప్రజలు ఈ సభలను ఉపయోగించుకుని తమ అర్హతను నిర్ధారించి, పథకాల లబ్ధి పొందాలని కలెక్టర్ సూచించారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక్కో విడత 6 వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. 2018 నుండి కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. అర్హుల నిర్ధారణ కోసం సామాజిక ఆర్థిక సర్వే, మీ సేవా దరఖాస్తులు, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా అందిన దరఖాస్తులను స్వీకరించి, సమగ్రంగా పరిశీలన జరుపుతున్నామని తెలిపారు. లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారు కూడా తమ అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. ఈవిషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సినఅవసరం లేదని అన్నారు. వార్డు సభలలో దరఖాస్తులు అందజేయవచ్చుని, వీలుపడని వారు ఎప్పు డైనా మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని అన్నారు. ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం చేపడు తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అభివృద్ధికి ఎంతో దోహద పడతాయని చెప్పారు.లబ్ధిదారుల పేర్లు లిస్ట్‌లో రాకపోతే ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, గ్రామ, వార్డు సభలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చుని, సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమాలలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గద్వాల్ మున్సిపల్‌కమిషనర్ దశరథ్, వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు ఎకరానికి రు.6వేల చొప్పున రైతు భరోసా పథకం వర్తింపజేస్తామని వివరించారు.పథకాలు నిరంతరం కొనసాగుతాయని,అర్హులైనవారికి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ రహమాన్, ఎంపీడీఓ ప్రభాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు, ఎస్సీ సెల్‌అధ్యక్షుడు రావులపల్లి నర్సింహులు,ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్‌తో పాటు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్‌తో పాటు నాయకులు మొల్గర నర్సింహ్మారెడ్డి, గోవర్ధన్‌గౌడ్,దెంది లక్ష్మికాంత్‌రెడ్డి, మొల్గర వెంకటేష్, కె వెంకట్‌రెడ్డి,మాసగౌడ్, తమన్నగౌడ్,వడ్డె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

భవనాలు, ఫర్నీచర్, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి రూ.70 కోట్లు అవసరమౌతాయని అధికారులు అంచనా వేయడం జరిగిందని తెలిపారు. పోలేపల్లి సెజ్ లోని పరిశ్రమల నుంచి సీఎస్ఆర్ పథకం ద్వారా రూ.70 కోట్లను సమీకరించనున్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 28న పరిశ్రమల నిర్వాహకులతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసామని, ఆ సమావేశంలో నియోజకవర్గంలోని పాఠశాలల అవసరాలను వివరించి నిధులను సమీకరిస్తామని చెప్పారు. సీఎస్ఆర్ పథకంలో భాగంగా సేకరించే రూ.70 కోట్ల నిధులతో రాబోయే రెండేళ్ల కాలంలోఅన్ని పాఠశాలలను అభివృద్ధి చేయడం తనలక్ష్యమని తెలిపారు. గతంలో సీఎస్ఆర్ నిధులను కూడా తమ స్వలాభానికే వినియోగించుకున్నారని అనిరుధ్ రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పిల్లలు ఎండల్లో.. అధికారులు నీడలోనా..!?



సదస్సులో మాట్లాడుతున్న అధికారులు, ఎండలో కూర్చున్న విద్యార్థులు

**నారాయణపేట టౌన్, జనవరి 22 ప్రభాతవార్త:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా నారాయణపేట ఆర్టిఓ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సుకు వచ్చిన విద్యార్థులకు నీడ సౌకర్యం కల్పించకపోవడంతో ఎండలోన కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఎండలో కూర్చున్న విద్యార్థులనుచూసిన కొందరు అధికారుల పనితీరుపై విమర్శల జల్లులు కురిపించారు. వినే వారికి ఈసదస్సు బాగున్న ఎండలో కూర్చున్న విద్యార్థులను చూస్తున్న వారికి మాత్రం ఈ ప్రోగ్రాం నచ్చడం లేదని పలువులు తెలియజేస్తున్నారు. పొరపాటు చిన్నదైనా పిల్లల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఇకముందు చిన్న చిన్న పొరపాట్లు జరగకుండా అధికారులు బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు

**కోయిలకొండ, జనవరి 22 ప్రభాతవార్త :** అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయడం జరుగుతుందని నారాయణపేట శాసనసభ సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పలు భవనాలకు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యులు డీకే అరుణతో కలిసి ఎమ్మెల్యే పర్ణికరెడ్డి ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేశారు. ముందుగా మండలంలోని గార్లపాడు గ్రామంలో మహిళా సమైక్య భవనాన్ని,సింగిల్ విండో కార్యాలయాన్ని ప్రారంభిం చారు, అక్కడి నుంచి అభంగ పట్టణంలోని బీసీ కమ్యూనిటీ హాల్, బూరుగుపల్లి హెల్త్ సబ్ సెంటర్, బస్‌షెల్టర్, ఇబ్రహీంనగర్, పలుగు తాండా గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవం,అంకిల్లాలో సింగిల్ విండోకార్యాలయ గోదాము, మల్కాపూర్‌లో బీసీ కమ్యూ నిటీ హాల్, రాంపూర్‌లో మహిళా కమ్యూనిటీ హాల్ను ఎంపీడీకే అరుణ, ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డిలుకలిసి ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు గావించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అన్ని సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందన్నారు.పథకాలు రాలేదని ఎవరు నిరాశ చెందనవసరం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమన్నారు.గార్లపాడుగ్రామంలో ప్రారంభోత్సవం చేసిన నూతన మహిళా సమైక్య భవనం గార్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు వెంకటరెడ్డి అధ్యక్షతన కొనసాగడం జరిగింది. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. విద్యసాగర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరికివీడు సత్యపాల్ రెడ్డి, నాయకులు మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు గౌస్, జి.మనోజ్ కుమార్, ఎం రామస్వామి, గార్లపాడు మాజీ సింగిల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి, బూరుగుపల్లి మధుసూదన్ రెడ్డి, గార్లపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున్‌గౌడ్, మాజీ సర్పంచ్ దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## చంపేస్తారన్న భయంతో యువకుడి ఆత్మహత్య

- ప్రాణం మీదకు తెచ్చిన ప్రేమజంట పెండ్లి వ్యవహారం
- సీసీపుటేజీలో కనిపించడంతో పెండ్లి కూతురు కుటుంబ సభ్యుల వార్నింగ్?
- మనస్తాపం చెంది వ్యవసాయపొలంలో సూసైడ్
- నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలంలో ఘటన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త:** కొంత మంది కలిసి ఇంటి మీదకు వచ్చి చంపుతామని బెదిరించి బూతులు తిట్టి వెళ్లడంతో మనస్థాపం చెందిన యువకుడి ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం చర్లఇటిక్యాల గ్రామంలో బుధవారం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. తాడూరు మండలంలోని చర్ల ఇటిక్యాల గ్రామానికి చెందిన ఆంజనేయులు అతని కుమారుడు సాత్విక్ (23) డిగ్రీ చదివాడు. తన తండ్రికి తోడుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన ఓ ప్రేమ జంట రెండు రోజుల క్రితం గ్రామం విడిచి వెళ్ళిపోయి కులాంతర వివాహం చేసుకున్నారు. ఆచూకీ వెతుకుతూ అమ్మాయి కుటుంబ సభ్యులు పట్టణంలోని సీసీ కెమెరాలు చెక్ చేయగా..సీసీ ఫుటేజీలో వారి పక్కన సాత్విక్ కనిపించడంతో కోపోద్రేకంతో మంగళవారం రాత్రి సాత్విక్ ఇంటి పైకి వెళ్లారు. అతని తల్లిదండ్రులపై దాడి చేసి బూతులు తిట్టారు. సాత్విక్ ఇష్టం వచ్చినట్లు తిట్టి తెల్లారేసరికి వివరాలు చెప్పాలని లేదంటే చంపేస్తామని భయభ్రాంతులకు గురి చేసినట్లు సాత్విక్ తండ్రి తెలిపారు. అలాగే అవమాన భారం భరించలేక బుధవారంతెల్లవారుజామున సాత్విక్ తన వ్యవసాయపొలంలోనిమామిడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. తన కుమారుని పై దాడి చేసిన సాంబయ్య, శివ, బాలరాజును కఠినంగా శిక్షించాలని మృతుడితండ్రి కోరుతున్నాడు.ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నాగర్ కర్నూల్ పోలీసులు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ, జనవరి 22 ప్రభాతవార్త:** ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో బుధవారం పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసాను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఇందులో ఏమాత్రం ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామసభలలో దరఖాస్తుచేసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తామని, కల్వకుర్తి ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం మన అందరి అదృష్టమని, ఎక్కడ లేని విధంగా ప్రజల సౌకర్యం కోసం, బీటీ రోడ్ల ఏర్పాటుకు నిధులను మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఖాజా నజీమ్ అలీ, తహశీల్దార్ కార్తీక్ కుమార్, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నంభూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్‌మట్ట వెంకటయ్య గౌడ్, గ్రామ కార్యదర్శి పద్మ, మాజీ సర్పంచ్‌లు అంతయ్య, యాదయ్య, కాంగ్రెస్ నాయకులు హరికిషన్, నారాయణనాయక్, గున్నెల శ్రీనివాస్, క్రాంతికుమార్, గంగధారి శ్రీనివాసులు, యాదగిరి, సలేశ్వరం, పడకంటి వెంకటేష్, గంగధారి రమేష్ ముదిరాజ్, శ్రీశైలం, ప్రహ్లాద్, శివ, జయరాంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

**- అర్హుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి**
**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



సమావేశంలో మాట్లాడుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**కల్వకుర్తి, జనవరి 22 ప్రభాతవార్త:** ప్రజా రంజక పాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, అర్హుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో అమలులో భాగంగా మండల కేంద్రంలోను, శేరి అప్పరెడ్డిపల్లిలో ఎంపీడీవో ఇస్సాక్ హుస్సేన్, జూపల్లి, జేపల్లి గ్రామాల్లో తహసీల్దార్ సునీత, రామచంద్రపురం, అగ్రహారంలో ఏవో తనుజల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన గ్రామసభకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,నూతన రేషన్ కార్డులు, రైతుభరోసా పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించి, అర్హులందరికీ అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. కుల, మత, ప్రాంత ,వర్గ, బేధాలు లేకుండా అర్హులను గుర్తించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అనతి కాలంలో అమలు చేస్తుందన్నారు. జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకటయ్య గౌడ్, మండల స్థాయి అధికారులు ,కార్యకర్తలు ,గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

**◆రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి జనవరి 22 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందించాలనేదే ప్రభుత్వం ఉద్దేశమని, కాబట్టి ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తెలిపారు. సంక్షేమ పథకాల అమలుకోసం నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా బుధవారం రెండో రోజు గోపాల్‌పేట్ మండలంలోని తాడిపర్తి గ్రామంలో జరిగిన గ్రామ సభకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిలు హాజరయ్యారు. గ్రామ సభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించడం జరిగిందన్నారు. ఈ జాబితాలో ఇంకా ఏమైనా మార్పు చేర్పులు, అభ్యంతరాలు ఉన్నాయా అనేది ప్రజల సమక్షంలో పెట్టి ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకురావడం జరుగుతుందన్నారు. అనర్హులు ఉంటే వారిని తొలగించడం జరుగుతుంది అన్నారు. గ్రామంలో సాగు యోగ్యం కానీ భూములను రైతు భరోసా నుంచి తొలగించడం జరుగుతుందని, అలాంటివి ఏవైనా ఉంటే గ్రామసభలో తెలియజేయాలని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉంటే గ్రామ సభలో కానీ మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పథకాల అమలు విషయంలో ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, తహశీల్దార్ తిలక్ రెడ్డి, ఎంపిడిఓ, ఇతర అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో పేరు లేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: ఎంపీడీఓ

**ఉప్పునుంతల, జనవరి 22 ప్రభాతవార్త:** రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇంద్ర మహిళ పథకాలు నిరంతర ప్రక్రియ అని ఎంపీడీఓ మోహన్ లాల్ అన్నారు. ఇటీవల గ్రామాలలో నిర్వహించిన సర్వే అర్హులైన ముసాయిదా జాబితాను గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలో చదివి వినిపించడం జరుగుతుందని, అంత మాత్రాన అర్హులైన వారి పేరు రాలేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎంపీడీఓ స్పష్టం చేశారు. గ్రామ సభలు అయిపోయినప్పటికీ అర్హులైన వారు తమ పేరు లేదని వెంటనే దరఖాస్తు చేసుకుంటే పరిశీలన చేసి వారి పేర్లను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తింపజేసేలాబుక్ చేస్తామని ఎంపీడీఓ పేర్కొన్నారు. గ్రామ సభలు పూర్తయిన మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవచ్చని, దరఖాస్తులు చేసుకున్న వారి పేర్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ప్రభుత్వం వాటిపై పరిశీలించి నిజమైన అర్హులను ఎంపిక చేస్తారని ఎంపీడీఓ మోహన్ లాల్ వివరించారు. కొంతమంది గ్రామాలలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదని తమకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీడీఓ మండల ప్రజలకు సూచించారు. గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామసభలు విజయవంతమైనందుకు గ్రామస్తులు కృషి చేయాలని, ఈనెల 26న సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎంపీడీఓ మోహన్ లాల్ కోరారు.

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

## ప్రజా పాలనలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**కల్వకుర్తి రూరల్, జనవరి 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, ఎంపీడీవో వెంకట రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రజలను ఉద్దేశించి జిల్లెల్ల రాములు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు. జాబితాలోపేర్లు లేనివారు ఉంటేపంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను పరిశీలించి అర్హులకే పథకాలు అందించేటట్లు అధికారులు తగుచర్యలు తీసుకోవాలనికోరారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన సంక్షేమ పథకాలు అర్హులకు అందలేదని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ కార్యదర్శి తిరుపతయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొమ్మగోని రవిగౌడ్, నాప మల్లయ్య, ఎముక లావణ్య రవి, గుమ్మకొండ నాగమ్మమహేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సభ ఇంచార్జ్ అధికారులు రమేష్, ప్రసన్నలతో పాటు పలు శాఖల అధికారులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజపాలనకు విశేష స్పందన

**కొత్తకోట జనవరి 22 ప్రభాతవార్త:** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ, రేషన్ కార్డ్స్, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని కొత్తకోట మాజీ జడ్పీటీసీ పీజే బాబు అన్నారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో 4,5 వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ 4వ వార్డు ఇన్చార్జి ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు దరఖాస్తుల కొరకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గుల్ల బాబన్న, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిలుఎంజె బోయజ్, పి.కృష్ణా రెడ్డి, వనపర్తి జిల్లా కిసాన్ సెల్ విభాగం అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కొత్తకోట పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, జేసీబీ రాము, రాష్ట్ర ఫిషరీస్ కార్యదర్శి సంద వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు పి. రవీందర్ రెడ్డి, జె. సుభాష్ మండలప్రచార కార్యదర్శి మోహన్‌రెడ్డి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు కరాటే శీను, ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు వోలుగుమన్ శ్యామ్, ఐఎన్టయుసి వనపర్తి జిల్లా ఇన్చార్జ్ గంగుమాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాపయ్య శ్రీనివాస్ రెడ్డి, గంగు బాల్ రెడ్డి, ముంత లక్ష్మయ్య, కదిలే సాయిలు యాదవ్, కురుపయ్య, యాదయ్య సాగర్, సాయిరాం, కొట్టాల శివకుమార్ రెడ్డి, మొద్దు నవీన్ రెడ్డి, దిలీప్ రెడ్డి, మహేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభను సందర్శించిన జేసి మోహన్ రావు

**బాలానగర్, జనవరి 22 ప్రభాతవార్త:** ప్రజాపాలన నాలుగు సంక్షేమ పథకాల అమల్లో భాగంగా తిరుమలగిరి, పెద్దబాయి తండా, మన్నెగూడ తండా గ్రామ పంచాయతీలలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దభాయి తండ గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభను జేసి మోహన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు సంబంధించిన లిస్టులో పేరు రాలేదని ఎవరు ఆందోళన చెందవద్దని గ్రామ సభల్లో మరల అప్లికేషన్ చేస్తే మళ్లీ వెరిఫికేషన్ చేసి అర్హులకు న్యాయం చేస్తామన్నారు.

## పేదల మేలుకే గ్రామసభలు

**● మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి**



గ్రామ సభలో మాట్లాడుతున్న బెక్కరి అనిత రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 22 ప్రభాతవార్త:** గ్రామసభల ద్వారా పేద ప్రజలకు మేలు జరుగుతుందని మహబూబ్నగర్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు హన్వాడ తిరుమలగిరి అమ్మాపూర్ తాండ, అయోధ్య నగర్ గ్రామాలలో అధికారులతో కలిసి గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనిత రెడ్డి, హన్వాడ పట్టణం గ్రామ సభలో పాల్గొని, అధికారులు గ్రామసభలు నిర్వహిస్తున్న తీరును స్వయంగా అనిత రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ప్రతి పేదవాడికి అండగా నిలవాలనే సదుద్దేశంతో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ఆమె తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణయ్య, సీనియర్ నాయకులు షబ్బీర్ అహ్మద్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

**హన్వాడ, జనవరి 22 ప్రభాతవార్త:** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు దరిచేరేలా కృషి చేస్తున్నామని మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనిత మధుసూదన్ రెడ్డి తెలిపారు. హన్వాడ మండలంలోని అయోధ్యనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామసభలు నిర్వహించి క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాత లబ్ధిదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

**◆ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ఫలితాలు అందుతాయి ◆ పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని బీఆర్ఎస్**
**◆ ప్రజా పాలన గ్రామసభల్లో వందలాదిగా దరఖాస్తులు ◆ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి జనవరి 22 ప్రభాతవార్త :** ఇందిరమ్మ రాజ్యంలో బడుగు బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో ప్రజా పాలన అందించే ఉద్దేశంతోనే ప్రభుత్వం ముందుకెళుతుందని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ఫలితాలు అందుతాయని వనపర్తి ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజాపాలన గ్రామసభల కార్యక్రమంలో భాగంగా బుధవారం వనపర్తి మండలం సవాయిగూడెం కిష్టగిరి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత పదేళ్లుగా పాలించిన బీఆర్ఎస్ పార్టీ గ్రామాలకు ఒక్క రేషన్ కార్డు జారీ చేయలేదని, గ్రామాలలో ఏడాదికో 10 ఇండ్లు నిరుపేదలకు అందించిన బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరేదని, వీటిపై దృష్టి సారించకుండా సొంత లాభం చూసుకున్నారని తెలిపారు. గ్రామాల్లోని నిరుపేదలు గత ప్రభుత్వ పాలనలో పదేళ్ల నియంత పాలనలో దగాపడ్డారని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందిస్తామన్నారు. రైతు భరోసా భూమిలేని నిలుపేదలకు అందించే రూ 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల అందజేతకు సంబంధించి నేడు జరుగుతున్న గ్రామసభల్లో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులు తయారుచేసిన జాబితాలో కొందరు పేర్లు ఉండొచ్చు ,ఉండకపోవచ్చునని అలాంటి వారు ఎలాంటి నిరాశకు గురి కాకుండా నేడు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యులు శంకర నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి కిరణ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం:** అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 14వ వార్డులో ప్రజా పాలన గ్రామసభ లో భాగంగా ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కు గ్యాస్ సిలిండర్ ,రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడం జరిగిందని, ఈనెల 26వ తారికున కొత్తగా నాలుగుపథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు ,కొత్త పెన్షన్లు అమలు చేయడంజరుగుతుందని తెలిపారు. మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో నిరుపేద లదరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఆర్డీఓ, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ ,మున్సిపల్ కమిషనర్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ విభూతి నారాయణ ,వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు ,వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, వార్డు ప్రజలు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం

**- తిమ్మాజీపేట మండల ప్రత్యేక అధికారి, డీఈఓ రమేష్ కుమార్**



సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న డీఈఓ రమేష్ కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 22 ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని తిమ్మాజీపేట మండల ప్రత్యేక అధికారి, డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు. సంక్షేమ పథకాల అమలుకోసం నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా బుధవారం 2వ రోజు తిమ్మాజిపేట మండలంలోని మారేపల్లి, నేరెళ్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలకు మండల ప్రత్యేక అధికారి రమేష్ కుమార్ హాజరై పరిశీలించారు. గ్రామ సభను ఉద్దేశించి మండల ప్రత్యేక అధికారి డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించడం జరిగిందన్నారు. ఈ జాబితాలో ఇంకా ఏమైనా మార్పు చేర్పులు, అభ్యంతరాలు ఉన్నాయా అనేది ప్రజల సమక్షంలో పెట్టి ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకురావడం జరుగుతుందన్నారు. అనర్హులు ఉంటే వారిని తొలగించడం జరుగుతుంది అన్నారు. గ్రామంలో సాగు యోగ్యం కానీ భూములను రైతు భరోసా నుంచి తొలగించడం జరుగుతుందని, అలాంటివి ఏవైనా ఉంటే గ్రామసభలో తెలియజేయాలని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉంటే గ్రామ సభలో కానీ మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పథకాల అమలువిషయంలో ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని ప్రత్యేక అధికారి రమేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాజీపేట తహసిల్దార్, ఎంపిడివో, ఇతర అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**డిసిసి ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి**



**ఉప్పునుంతల, జనవరి 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని అభివృద్ధిని సాధించాలని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ న్యాయవాది, కంసానిపల్లి మాజీ సర్పంచ్ కార్నే లక్ష్మినారాయణలు కోరారు. బుధవారం మండలంలోని అయ్యవారిపల్లి, కంసానిపల్లి, మామిళ్ళ పల్లి, దాసర్లపల్లి, తిర్మలపూర్, ఈరట్వాన్ పల్లి, సూర్య తాండ, పూర్య తాండ గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన గ్రామసభల్లో పలువురు పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో జరిగిన గ్రామసభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలుఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు తదితర పథకాల అమలు కోసం ప్రభుత్వ ఆదేశాలమేరకు గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ప్రజా సంక్షేమ పథకాలనుఅందించడానికి గ్రామ సభలోనే అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో దరఖాస్తు దారుల పేర్లు రానివారు గ్రామసభలకు హాజరయ్యే అధికారులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపాలన గ్రామసభల మండల ప్రత్యేక అధికారి చందు నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ న్యాయవాది, కంసానిపల్లి మాజీ సర్పంచ్ కార్నే లక్ష్మినారాయణ, మండల పర్యవేక్షణ అధికారులు ఎంపీడీఓ మోహన్ లాల్, తహసీల్దార్ ప్రమీల, మండల వ్యవసాయ అధికారి రమేష్, మండల పంచాయతీ అధికారి నారాయణ తో పాటు గ్రామ సభ నిర్వాహకులు మిషన్ భగీరథ సాయి కృష్ణ, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లు, ఆదిత్య, శివ ,పిఆర్ ఎఇ మహేష్, మండల విస్తీర్ణ అధికారులు మంజుల, శ్రీలత, సంతోష్ కుమార్, చిన్న, సుమతి తో పాటు పిరట్వాన్‌పల్లిమాజీ ఎంపీటీసీ బూరం మల్లేష్, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ మున్సిపాలిటీ తొమ్మిదో వార్డులో సభ

**భూత్పూర్, జనవరి 22, ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ తొమ్మిదో వార్డులో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన లబ్ధిదారుల జాబితాను వార్డు ఆఫీసర్ కుర్మయ్యప్రజలు, ప్రజాప్రతినిధులు సమక్షంలో చదివి వినిపించారు. సభలో పాల్గొన్నపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రజలుఇచ్చిన దరఖాస్తులకు అర్హులైనవారికి లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌గౌడ్, ధనుంజయ్, సాయియాదవ్‌తో పాటు మున్సిపల్ ఉద్యోగులు రాజు, లక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. నూతనంగా సమర్పించే దరఖాస్తులను వార్డు ప్రజల నుంచి స్వీకరించారు.

## 2వరోజు కొనసాగిన గ్రామసభలు

**ఇటిక్యాల, జనవరి 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26 నుండి కొత్తగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా అర్హులైన వారి జాబితా ప్రకారం గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామ సభలో ఆ జాబితాను చదివి వినిపిస్తుండగా బుధవారం రెండవ రోజు మండలంలోని ఆరు గ్రామపంచాయతీలో గ్రామసభలు కొనసాగాయి. శివనంపల్లి గ్రామ సభలో తాహసిల్దార్ నరేందర్, మునగాల గ్రామసభలో డిప్యూటీ తాహసిల్దార్ నందిని, బట్లదిన్నెలో ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్, తిమ్మాపూర్ లో ఎర్రవల్లి మండల తాహసిల్దార్ నరేష్, రెవెన్యూసిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ సభలు కొనసాగాయి. గ్రామ సభలలోపై పథకాలకోసం కులగనన సర్వే, ప్రజాపాలన, మీ సేవ, ప్రజావాణిల ద్వారాపథకాలకోసంఅర్హులు దరఖాస్తు చేసుకున్నారు

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

**మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఏజాస్**

**కల్వకుర్తి, జనవరి 22 ప్రభాతవార్త:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ షేక్ ఏజాస్ పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో కౌన్సిలర్ షేక్ ఏజాస్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో 69 రేషన్ కార్డుల దరఖాస్తులు 42 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు వచ్చినట్లు కౌన్సిలర్ షేక్ ఏజాస్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తామని అన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సంక్షేమ పథకాలు అందజేయడంలో నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ షేక్ మహమూద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్, వార్డు ఆఫీసర్లు వరలక్ష్మి, శోభ, వివేక్, నాయకులు ఆరిఫ్, కాలనీవాసులు సుధాకర్, ఫయాజ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

**లింగాల, జనవరి 22 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు నిరశపడకూడదని మండల ప్రత్యేక అధికారి సితారాం నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదైన వారికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. జాబితాలో పేర్లు రాని వారు గ్రామసభలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో తహసిల్దార్ పాండు, ఎంపిడిఓ చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ పట్టాభి, ఏఈ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన బాకారం, సూరపూర్, శాయిన్‌పేట, ఆవుసలికుంట, చెన్నంపల్లి, ధారారం, రాయవరం, పాతరాయవరం గ్రామాల్లో ఉదయంనుంచి మధ్యాహ్నం వరకు, మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు గ్రామసభలు నిర్వహించారు. వివిధ గ్రామాల్లో గ్రామసభలో జాబితాలో పేర్లు లేవని లబ్దిదారులు ఆందోళన చెందడంతో అధికారులు మళ్ళి దరఖాస్తు చేసుకోవాలని ఆందోళన అవసరం లేదన్నారు.

## అయ్యవారిపల్లిలో భారీ మొసలి

◆ సాగర్ స్నేక్స్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణాసాగర్ శిష్య బృందంతో పట్టివేత


భారీ మొసలిని పట్టుకున్న కృష్ణ బృందం

**పెబ్బేర్ జనవరి 22 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో బీచుపల్లి ఇంటి ఆవం బలో సీతాఫలం చెట్టు దగ్గర భారీ మొసలి ప్రత్యక్షమైంది దాన్ని చూసినా కవిత భయాందోళనకు గురై గట్టిగా కేకలు వేస్తూ ఇంటి పక్కన వారిని పిలవడం జరిగింది. వెంటనే స్పందించిన స్థానికులు సాగర్ స్నేక్స్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణా సాగర్ ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. వెంటనే తన శిష్య బృందంతో అయ్యవారిపల్లి గ్రామానికి చేరుకొని బీచుపల్లి ఇంటి దగ్గర ఉన్న 11 ఫీట్ల పొడవు 240 కేజీల బరువు గల భారీ మొసలని సాగర్ బృందంగోపాల్ యాదవ్, చందు సహకారంతో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా మొసలిని తాలతో కట్టి బంధించారు. మూడు గంటల పాటు నుంచి మొసలి బారిన ఎవరు పడకుండా గ్రామ ప్రజలు అప్రమత్తం చేస్తూ బందో బస్తు నిర్వహించారు. కృష్ణ మాట్లాడుతూ ఎండాకాలం సమీపించినందున చెరువుల్లో, కుంటల్లో, కాలువల్లో నీటి తగ్గడం వల్ల కాలువలకు సమీపంలో ఉన్న పంట పొలాల్లోకి ఇల్లల్లోకి మొసల్లో చొరబడుతున్నాయని ప్రజలందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన సమయంలో 998554 5526 నంబర్‌కు సమాచార ఇవ్వగలరని కృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్ రాణి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న మాజీ కేంద్రమంత్రి కోట్ల దంపతులు


జోగులాంబ ఆలయ సన్నిధిలో కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి దంపతులు.. చైర్మన్, ఈవో, ధర్మకర్త మండలి సభ్యులు

**ఇటిక్యాల, జనవరి 22 ప్రభాతవార్త:** అల్లంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం మాజీ కేంద్రమంత్రి డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి. ఆయన సతీమణి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాత దర్శించుకున్నారు. ఆలయంలో కుంకు మార్చన సేవలో వారితోపాటు అలంపూర్ ఆలయ ధర్మకర్త జోగుల సరస్వతి. పాల్గొన్నారు. మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి దంపతులకు ఆలయ చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి, ఈవో పురంధర్ కుమార్ స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జగన్మోహన్ నాయుడు, గోపాల్,జగన్ గౌడ్, విశ్వనాధ్ రెడ్డి, నాగరాజు, అలంపూర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి తదితరులు పాల్గొన్నారు.

## అల్లంపూర్ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

◆ క్వింటాల్‌కు రూ.7550 మద్దతు ధర : చైర్మన్ దొడ్డప్ప


కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్లు

**ఇటిక్యాల, జనవరి 22 ప్రభాతవార్త:** అల్లంపూర్ నియోజకవర్గంలో రైతులు యాసంగిలో పండించిన కందులను 12 శాతం తేమ ఉండేలా చూసుకొని రైతులు కొనుగోలు కేంద్రానికి తీసు కొచ్చిక్వింటాల్‌కురూ.7500ల మద్ద తు ధర పొందవచ్చని అల్లంపూర్ మార్కెట్ యార్డ్‌చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు రైతుల కు సూచించారు. బుధవారం అల్లంపూర్ చౌరస్తాలోగలమార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యం లో కందుల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయలనే ఉద్దేశంతో కందులకు క్వింటాల్‌కు రూ.7500 మద్దతు ధర చెల్లించి ప్రభు త్వం కొనుగోలు చేస్తుందని రైతులు పండించిన నాణ్యమైన కందులను కొనుగోలు కేంద్రానికి తీసు కువచ్చి మద్దతు ధర పొందవచ్చని అలాగే తాలుగింజలు, కల్తీ రంగు పోయిన దెబ్బతిన్న గింజలు ఇంటి దగ్గరే జల్లెడ పట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్‌డి. యంనాగేష్, మార్కెట్ కార్యదర్శి ఎల్లస్వామి. మార్కెట్‌యార్డ్ డైరెక్టర్లు సులోచనమ్మ,రుక్మానందరెడ్డి, శ్రీకాంత్, కృష్ణయ్య, మస్తాన్ పాల్గొన్నారు.

## 9వ తరగతి విద్యార్థి అదృశ్యం


అదృశ్యమైన విద్యార్థి గౌతమ్ (ఫైల్)

**నవాబుపేట, జనవరి 22 ప్రభాతవార్త:** బుధవారం మేనత్త దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుండి బయలుదేరిన 14 సంవత్సరాల విద్యార్థి అదృశ్యమైన ఘటన మండల పరిధిలోని లోకిరేవు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎరుకలి రామచంద్రయ్య (45) ఒక్కడే కుమారుడైన ఎరుకలి గౌతమ్ (14) విద్యార్థి19వ తారీకు ఆదివారం ఉదయం దాదాపు 9:30 గంటల సమ యంలో తన మేనత్త అయిన ఈశ్వరమ్మ భర్త శ్రీనివాసులు అమిస్తాపూర్ గ్రామానికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటినుండి బయలుదేరాడు. రాత్రి ఏడు గంటల సమయంలో గౌతమ్ తండ్రి రామచంద్రయ్య చెల్లెలైన ఈశ్వరమ్మ కు ఫోన్ చేసి అడగగా మా ఇంటికి రాలేదని చెప్పడంతో వారి బంధువుల ఇళ్లకు ఫోన్ చేసి విచారించగా ఎవరి దగ్గరికి రాలేదని నేటికీ మూడు రోజులైనా సమాచారం లేకపోవడంతో బుధవారం తండ్రి రామచంద్రయ్య పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి

**నారాయణపేట టౌన్, జనవరి 22 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 100 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చేతులు మీదుగా నియోజకవర్గంలోని ఆయా గ్రామాల లబ్ధి దారులకు పంపిణీ చేశారు. నిరుపేదలకు సంక్షే మ పథకాలు అందించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులకు అందించడమే లక్ష్యమన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకోవడానికి వచ్చిన లబ్ధిదారులతోపాటు తదితరులు ఉన్నారు.

## బాలకర్మిక వ్యవస్థ, బాల్య వివాహాలను అరికట్టడమే లక్ష్యం

◆ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి


మాట్లాడుతున్న న్యాయమూర్తి గంట కవితా దేవి

**గద్వాల జనవరి 22 ప్రభాతవార్త:** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు బాల్య వివాహాలను అరికట్ట డమే లక్ష్యంగా సీడబ్ల్యూసీ, ఎన్జిఓ లు, పిఎల్‌వి సభ్యులందరూ కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితాదేవి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రం గద్వాలలోని కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగు రోజుల ఓరి యెంటేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సీడబ్ల్యూసీ సభ్యులతో పాటు ఎన్జి ఓవోలు, పారాలీగల్ వాలంటరీల కుబాలల హక్కులపైన్యాయ మూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా న్యాయమూర్తి మాట్లాడుతూ బడి బయటి పిల్లలు, వీధిబాలలు ఎక్కడైనా ఉంటే గుర్తించి కాపాడుదా మన్నారు. అదేవిధంగా ఫోక్సో కేసులకు సంబంధించి చట్టాలపై న్యాయమూర్తి అవగాహన కల్పించారు. డి డబ్ల్యూ ఓ సునంద, ఏజిపి వరలక్ష్మి, ఏజిపి రాజేందర్, ఓఎంఐ ఎఫ్ కో ఆర్డినేటర్ అనురాధ, కోర్టు సూపర్ డెంట్ శోభ, న్యాయవాదులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మొక్కలు నాటిన ఎంపీ, ఎమ్మెల్యే

**కోయిలకొండ, జనవరి22 ప్రభాతవార్త:** మండలంలోని ఇబ్రహీం నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణలు కలసి పాఠశాల విద్యార్థులతో కలిసిమొక్కలు నాటారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.కోళ్ల నరసింహు లు ఎంపీ, ఎమ్మెల్యేను సన్మానించారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల గురించి ఎమ్మెల్యేకు, ఎంపీకి వివరించారు.

అంబేడ్కర్ ఆలోచనలకు అనుగుణంగా

# ప్రధాని మోడీ సంక్షేమ పాలన


సంవిధాన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న పురుషోత్తం రెడ్డి

**వనపర్తి క్రైమ్ జనవరి 22ప్రభాతవార్త:** వనపర్తి మండలం మెంటే పల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన సంవిధాన్ గౌరవ అభియాన్‌లో భాగంగా ఎస్సీ కాలనీలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ బిజెపి పార్టీకి బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే శిరోధార్యమని కానీ కాంగ్రెస్ పార్టీ ఏనాడు అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించలేదని దేశంలో 20 బిజెపి పాలిత రాష్ట్రాల్లో నిర్దిష్ట సమయంలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయని తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తి అయిన ఎన్నికలు నిర్వహించట్లేదని ఎద్దేవా చేశారు. అనంతరం సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతికై స్వచ్ఛభారత్ బేటి బచావో బేటి పడావో సుకన్య సమృద్ధి యోజన కిసాన్ సమ్మాన్ నిధి ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి అన్న యోజన పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన జన్ ధన్ అకౌంట్ స్టార్టప్ ఇండియా మేక్ ఇన్ ఇండియా ఆత్మ నిర్భర్ భారత్ జాతీయ ఉపాధి హామీ పథకం వైకుంఠధామాలు హరిత హారాలు గ్రామీణ సడక్ యోజన పీఎం ఆవాస్ యోజన ముద్ర యోజన విశ్వకర్మ యోజన ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ దీదిడ్రోన్ యోజన వంటి వందలాది సంక్షేమ పథకాల అమలుతో గత పదేళ్ళలో 25కోట్ల పేదలు బీదరికం నుంచి బయటపడ్డారని కరోనాతో అతలాకుతమైన ప్రపంచంలో అనేక దేశాల అధ్యక్షులు ప్రధాన మంత్రులు రాజీనామా చేశారని కానీ కరోనాకు ఎదురొడ్డి నిలిచి దేశీయంగా రెండు కరోనా వ్యాక్సిన్లు ఉత్పత్తి తో 120 కోట్ల మందికి రెండు డోసుల ఉచిత వ్యాక్సిన్, మానవతా దృక్పథంతో ప్రపంచ దేశాలకు ఉచిత వ్యాక్సిన్ అందించాడని 2020 నుండి 2029 వరకు దేశంలోనే 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం అంటే గాంధీల కుటుంబమని బిజెపికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే సర్వోన్నతమైనదని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు, మెంటే పల్లి మాజీ సర్పంచులు బారయ్య, రామకృష్ణ, శక్తి కేంద్రం ఇంచార్జి తిరుమలయ్య, బూత్ కమిటీ అధ్యక్షుడు అధ్యక్షులు మంద సోమన్న, తిరుమలేష్, అంజి, రాము, గ్రామంలోని మహిళలు రైతులు యువకులు పాల్గొన్నారు.

# గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొద్దు

గొలుసుకట్టు వ్యాపారం చేస్తూ ప్రజలను మోసం చేసిన వారిపై కేసులు నమోదు : వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ జనవరి22 ప్రభాతవార్త:** ప్రజల సొమ్ము దోచు కోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు, రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్ల కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి. నిత్య సరుకులు,గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతు న్నాయి. మీ క్రింద ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని జిల్లా ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేసిన విషమై పోలీ సులు ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులను చైతన్య పరిచి ఫిర్యా దులు తీసుకుని జిల్లాలో రెండు కేసులు నమోదు చేశామని ఎస్పీ గుర్తుచేశారు. చైన్ సిస్టం మార్కెటింగ్‌వ్యాపారాల ద్వారా ఆర్థికప రమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశచూపుతారు. ఇలాంటి వారి మాయ మాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడు తున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమా యకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలా మంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు. భారీ లాభాలతో పాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరై నా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు. అత్యాశకు పోతే మోస పోవడం ఖాయం, గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలువస్తాయి. ఆతర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చేఅబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, వాట్సప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయాలని ఎస్పీ తెలిపారు. వనపర్తి జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలను జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ ఎన్ బి, రత్నం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులు వెంటనే పోలీస్టేషన్‌లలో సైబర్ వారియర్స్ ను కలిసేలా చేసి సంబంధిత బ్యాంకు వారితో మాట్లాడి అమౌంట్‌ను హోల్డింగ్ చేపించడం, గ్రామాలలో సైబర్ వారియర్స్ ద్వారా ప్రజలకు అవగాహనా కల్పించడం జరుగుతుందని అన్నారు.

## ఇండ్ల జాబితపై అయోమయం

◆ కార్యాలయాలకు క్యూ కట్టిన జనాలు

◆ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో వాగ్వివాదం

◆ తలాలు పట్టుకుంట్ను అధికారులు

**ధన్వాడ, జనవరి 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాల అమలు కోసం గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభలకు జనాలు పెద్ద ఎత్తున వస్తున్న ప్పటికి పథకాల్లో పేర్లు లేకపోవడం కొత్త దరఖాస్తులకు పెద్ద ఎత్తున జనాలు క్యూకట్టడంతో అధికారులు తలాలు పట్టుకుంటున్నారు. ధన్వాడ ఇండ్ల జాబితా అంతా అయోమయంగా తయారైంది. గ్రామసభలో అధికారులు 2 వేలకు పైగా ఇండ్ల లబ్దిదారుల పేర్లు చదివి. ఆ జాబితను గ్రామ పంచాయతీ గోడపై అంటించారు. అయితే అధికారులు అంటి ంచిన జాబితానే ఇండ్ల మంజూరు జాబితా అంటూ ప్రచారం చేయడంతో చాలా మంది మాకు ఇళ్ల రాలేదు. మాకు ఇళ్ల రాలేదు అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. అధికారులు గ్రామాల్లో వేసిన ఇండ్ల జాబిత కేవలం అర్హత గల అబ్దిదారులది మాత్రమే. ఇదే మంజురు జాబితా అంటూ ప్రచారం చేయడంతో జాబితలో మా పేర్లు ఉన్నాయా లేదా అంటూ చూడటానికి పెద్ద ఎత్తునాజనాలు కార్యాలయంకు క్యూ కట్టారు. అదేవిధంగా రేషన్ కార్డు రాలేదని ఎందుకు మాకు రేషన్ కార్డులు రాలేదంటూ గొడవలకు దిగారు. ధన్వాడలో రేషన్ కార్డుల కోసం జనాలు వచ్చి అధికారులతో వాగ్వాదానికి దిగారని పంచాయతీ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం చర్యలు

**ధన్వాడ, జనవరి 22 ప్రభాతవార్త :** అమ్మాయిలను ఎవరైనా వేధిస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని షీటీమ్ పోలీసులు బాల్‌రాజు, చెన్నయ్యలు తెలిపారు. ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధ వారం విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితేషీ టీముకు ఫోన్ చేయాలన్నారు. చదువుపై శ్రద్ధవహించి తల్లిదండ్రులకు పేరుతీసుకురావాలన్నారు. విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండలంటే ప్రతి రోజు ఆటలు ఆడాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాలఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఏఓకు వినతి

**నారాయణపేట టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :** సన్న వడ్లకు బోనస్ బకాయి డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో రైతులకు ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది. సన్న రకాల వడ్లు పండించిన రైతులకు క్వింటల్ రూ 500/లు బోనస్ ఇస్తామన్నా హామీ మేరకు వడ్లు అమ్ముకున్న రైతులకు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకుబోనస్ డబ్బులు రైతులఖాతాల్లో జమచేయలేదు అన్నారు. రైతులు బోనస్ డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. వినతి పత్రం అందించిన వారిలో రైతు సంఘం నాయకులు అశోక్, శివకుమార్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏఓ

**లింగాల జనవరి 22 ప్రభాతవార్త:** పురుగుల మందులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి అనిల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ సాయిరాం, మణికంఠ ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీచేసి డిఎపి, యూరియా స్టాక్ నిల్వలు పరిశీలించారు. అనంతరం ఏఓ అనిల్ మాట్లాడుతూ ఎరువుల దుకాణాలకు సంబందించిన స్టాక్ రిజిష్టర్ లను సక్రమంగా నిర్వహించాలని పర్టిలైజర్ డిలర్లకు సూచించారు. పర్టిలైజర్ డిలర్లు స్టాక్ అమ్మిన వెంటనే రైతులకు రశీదులు ఇవ్వాలని సూచించారు. రైతులకు నాణ్యమైన, విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు సరసమైన ధరలకు ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆడపిల్లలు సమాజానికి మణిహారం

◆ జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి

**వనపర్తి టౌన్ జనవరి22 ప్రభాతవార్త:** ఆడపిల్లలు సమాజానికి మణిహారం ఆడపిల్లలకు రక్షణ కల్పితం వారి బంగారు భవిష్యత్తుకు పునాదివేద్దామని జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి అన్నారు. వనపర్తి జిల్లాలో బుదవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ లోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం వారు భేటీ బచావో, బేటి పడావో పథకం పది సంవత్సరాలుపూర్తయిన సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల నాగవరంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తూ ఆడపిల్లలు సమాజానికి మణిహారం ఆడపిల్లలకు రక్షణ కల్పితం వారి బంగారు భవిష్యత్తుకుపునాది వేద్దామనిఅన్నారు. స్వేచ్ఛాయుతమైన వాతావరణం, పోషకాహారం వారి అభివృద్ధికి తోడ్పడుదామని విద్యార్థులతోప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం ర్యాలీకార్యక్రమం చేపట్టారు. జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి, డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినే టర్ భాస్కర్, జండర్ స్పెషలిస్టులో శ్రీవాణి ,సలోమి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మి, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## చందాలతో అంగన్‌వాడీ భవనానికి కలర్

**నారాయణపేట టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం ఉలిగుండం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం గత కొన్ని సంవత్సరాలుగా పెయింటింగ్‌కు నోచుకోలేదు, ఎవరు పట్టించుకోలేదు. ఏదో పాడుబడ్డ భవనంలా కనిపిస్తుండడంతో భవనం చూస్తేనే భయపడే విధంగా తయారయింది. అంగన్‌వాడి అధికారులు, గ్రామ నాయకులు పట్టించుకోలేదు. భవనం దుస్థితిని చూసిన గ్రామ స్పోర్ట్స్ టీమ్ యువత చందాలు వేసుకొని భవనానికి పెయింట్ వేశారు. చందాలతో డబ్బులు జమ చేసి భవనానికి పెయింట్ వేయడాన్ని గ్రామస్తులు అభినందించారు. అంతకుముందు ఇదే భవనంలో పాఠశాల కొనసాగింది. నూతన భవనం కావడంతో అంగన్వాడి కేంద్రానికి అప్పగించారు. కానీ యువత మాత్రం తాము చదువుకున్న పాఠశాల దుస్థితిని చూడలేక పెయింట్ వేయించమని చెప్పుకొచ్చారు. ఏదేమైనా అధికారులు ఇలాంటి భవనాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


అంగన్‌వాడీ భవనానికి పెయింటింగ్ వేస్తున్న దృశ్యం

## ఘనంగా బీరప్ప స్వామి ఉత్సవాలు ప్రారంభం

**ఆత్మకూరు జనవరి 22 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని కురువ సోదరుల ఆరాధ్య దైవమైన బీరప్ప స్వామి ఉత్సవాలను బుధవారం రోజు ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తినిఅలవర్చుకుని సమాజంలో బాధ్యతా యుతంగా నడుచుకోవాలని భక్తిభావంతో జీవించాలని ఆమె కొనియాడారు. బీరప్ప స్వామి ఉత్సవాలను పురస్కరించుకొని బండారు కార్యక్రమానికి పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్‌కౌన్సిలర్‌మహేశ్వరి. పట్టణ ప్రముఖులు తదితరులతో పాటుగా పలువురు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## త్వరలో సీఎంతో మండలం ప్రకటన చేయిస్తాం

■ నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

**కోయిలకొండ, జనవరి 22 ప్రభాతవార్త:** గార్లపహాడ్ మండల ఏర్పాటు ప్రకటన సీఎం రేవంత్ రెడ్డితో త్వరలోనే చేయిస్తామని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి హామీ ఇచ్చారు. కోయిలకొండ మండలంలో వివిధ భవనాలు గ్రామపంచాయతీలు సొసైటీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఎంపీడీకే అరుణతో కలిసి విచ్చేసిన ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు. జేఏసీ గార్లపాడు మండల సాధన కమిటీ గతంలో 265 రోజులు ధర్నా నిర్వహించారనీ, ఎన్నికల సమయంలో తాముఇచ్చిన హామీని కచ్చితంగా నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఖచ్చితంగా త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి నోటి నుండి గార్లపహాడ్‌ను నూతన మండలంగా ప్రకటింప చేస్తానని సహకార సంఘ బ్యాంకు ఓపెనింగ్ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు జేఏసీ కన్వీనర్ రామునాయక్, కోకన్వీనర్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**నారాయణపేట టౌన్, జనవరి 22 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త చాకలి మొగులప్ప ఇటీవల మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన పార్టీ కార్యకర్త మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే పర్నికరెడ్డి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇస్తూ దహన సంస్కారాలకు గాను రూ.15 వేలుఅందజేశారు. ఎమ్మెల్యే అందజేసిన ఆర్థిక సహాయాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్ రెడ్డితో బాటుమండల నాయకుల ఆధ్వర్యంలో బాధ్యత కుటుంబానికి అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో కానుకుర్తి మాజీ ఎంపీటీసీ మోనపురం బసవరాజుతోపాటు గ్రామ నాయకులు మండల నాయకులు ఉన్నారు.

## శ్రమదానం చేసిన యువకులు

**ధన్వాడ, జనవరి22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ధన్వాడలో పాడుపడ్డ పలు ఆలయాల్లో భజరంగ్‌దళ్ కు చెందిన యువకులు శ్రమదానం చేసి ఆలయాలను సుందరంగా తీర్చి దిద్దారు. ధన్వాడకు చెందిన అజయ్ కుమార్, డి.సాయి, గణేష్, అరుణ్ కుమార్ రాకేష్ కె. వంశీ, బి. శశిధర్ యువకులు గత వారం రోజుల నుంచి పాడుబడ్డ ఆలయాలను శుభ్రం చేశారు. ఆలయాల ముందున్న ముళ్ల పొదలను తొలగించి శ్రమ దానం చేశారు. ఆలయాలకు సున్నం వేశారు యువకులు చేసిన పనులకు పలువురు అభినందించారు. విష్ణు మాట్లాడుతూ పాడుబడ్డ ఆలయాల గురించి ఎవరు పట్టించుకోకపోవడం వల్లే శ్రమదానం చేస్తూ ఆలయాలను సుందరంగా చేశామన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**పెబ్బేరు జనవరి22 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలో బుధ వారం రోజు ముదిరాజుల బస్సు యాత్రలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి వారు మాట్లాడుతూ ముదిరాజులను బీసిడీ నుండి బీసీఏ గ్రూపులో వెంటనే చేర్చాలి. బీసీల రిజర్వేషన్ తేల్చిన తర్వాత స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి. స్థానిక ఎన్నికల్లో ముదిరాజులకు ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలి. ముదిరాజ్ ప్రజా చైతన్య బస్ యాత్ర లో శివ రామచంద్రన్ ముదిరాజ్ డిమాండ్. తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులను ఐక్యమత్యంతో ఉంచడానికి రాజకీయంగా ఎదగడానికి సంఘటన సంగీతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర మొత్తం శివరామచంద్ర ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్రలో భాగంగా బుధవారం పెబ్బేరుకు చేరుకున్న యాత్ర సభ్యులను స్థానిక ముదిరాజ్ సంఘాల జిల్లా ముఖ్యనాయకులు స్వాగతం పలికారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూల మాలలు వేసిన అనంతరం శివ రామచంద్రన్ ముదిరాజ్ మాట్లడుతూ జరిగిన సాధారణఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాగ్దానం చేసిన విధంగా ముదిరాజుల యొక్క ప్రధాన డిమాండ్లు అయిన టువంటి బిసిడినుండి బిసిఏ లోకి మార్చి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగానే బీసీ రిజర్వేషన్లు చేసినతర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించాలని తెలిపారు. తెలంగాణాలో దాదాపు 60లక్షలకు పైగా ఉన్నా ముది రాజులకు ప్రత్యేక రిజర్వేషన్లు వర్తింపచేసేటట్లు రిజర్వే షన్లను ప్రభుత్వం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. బస్ యాత్రకు సహకరించిన కుల పెద్దలు వివిధ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్య క్షుడు గోనెల బాలస్వామి, గోనెల సహదేవుడు పెద్ద కురుమూర్తి సొప్పరి బీచుపల్లి. గోడుగు శాంతన్న, సంగనమోని శ్రీనివాసులు, చింతకాయల భీముడు, చింతకాయల కర్రెన్న ,గొడుగు బాను, కటికల వినోద్, గోనెల గణేష్, గోనెల అరవింద్, చింతకాయల సురేష్ జజ్జల సాయి పాల్గొన్నారు.

## ముదిరాజులకు స్థానిక ఎన్నికల్లో అధిక శాతం సీట్లు కేటాయించాలి

**వనపర్తి క్రైమ్ జనవరి 22 ప్రభాతవార్త:** ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్ర ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని బుధవారం వనపర్తి జిల్లాకు చేరింది. వనపర్తి నియోజకవర్గంలో ఉన్న వివిధ మండలాలకు చెందిన ముదిరాజ్ నాయకులు యాత్ర సభ్యులకు సంఘీభావం తెలిపారు. అనంతరం స్థానిక ముదిరాజ్ సంఘాల జిల్లా ముఖ్యనాయకులు లక్ష్మయ్య, వాకిటి శ్రీధర్, బోలేమిని రాములు, పుట్ట బలరాజు, చంద్రమోళి, వివిధ పార్టీల రాజకీయ నాయకులు మాట్లడుతూ, ముదిరాజుల యొక్క ప్రధాన డిమాండ్లను కోరుతూ బీసీడీ నుండి బీసీఏ లోకి మార్చకపోవడం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను, సామాజిక వెనకబాటు తనం, రాజకీయ వెనకబాటు తనం గూర్చి తెలియజేస్తూవాటిని రూపుమాపాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేస్తున్నరని, దానికి యువ ముదిరాజుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వంను ఉద్దేశించి పండగ సాయన్న జయంతి,వర్ధంతి, వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వేదిక నుండి కోరడం జరిగింది. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క పార్టీ కూడా ముదిరాజ్ సోదర, సోదరీమణులకు ఖచ్చితంగాఅధిక సంఖ్యలో టికెట్లు కేటాయించాలనిడిమాండ్ చేయటం జరిగింది. యాత్రకు సంఘీ భావం తెలుపుతూ సహకరించిన వివిధ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బస్ యాత్రలో డాక్టర్. శివ ముదిరాజ్, బ్రహ్మం ముదిరాజ్,సాయికిరణ్ ముదిరాజ్, మహేష్ బాబు ముదిరాజ్, దశరథం ముదిరాజ్, మురళి ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ రాగి వేణు ,జానంపేట శ్రీను ,జె బివెంకట్ ,శివ ,రాజేష్ ,తెలుగు శివ, క్రిష్ణయ్య ,లక్ష్మయ్య, శివ, ప్రసాద్ తదితరులు ఉన్నారు.